భక్తులతో జడ్పీ మాజీ చైర్మన్ రాథోడ్ జనార్దన్

పండరీపూర్ విఠలేశ్వరుని దర్శనానికి బయలు దేరిన భక్తులు

ఎదులాపురం, నవంబర్ 11 : పండరీపూర్ విఠలేశ్వరుని దర్శనానికి భక్తులు ప్రత్యేక రైలు ద్వారా సోమవారం బయలు దేరారు. ఆదిలాబాద్‌కు చేరుకున్న పాదయాత్రకు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. జడ్పీ మాజీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి నృత్యాలు చేస్తూ ఉత్సాహపరిచారు. గోపాలా కృష్ణ మఠం నుంచి ఆదిలాబాద్ రైల్వే స్టేషన్ వరకు పట్టణ ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర కొనసాగింది. కార్యక్రమంలో చైతన్య సాంప్రదాయ ఆడే తుకారాం మహారాజ్, గోపాల కృష్ణ మఠం పీఠాధిపతి యోగానంద్ సరస్వతి, బండారి దేవన్న, శ్రీనివాస్ మహారాజ్, గజేందర్ గుండావార్, తులసి మహారాజ్, గులాబ్ మహారాజ్, ఆత్రం తిరుపతి, భక్తులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

నిర్మల్ చైన్‌గేట్, నవంబర్ 11 : పత్తి కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్మల్ కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో పత్తి కొనుగోళ్లపై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిశోర్‌కుమార్‌తో కలిసి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పత్తి కోనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఇప్పటివరకు జిల్లాలో కొనుగోలు చేసిన పత్తికి సంబంధించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పత్తి పంటను అమ్మిన వెంటనే నిర్దేశించిన సమయంలోపు రైతుల ఖాతాలలో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. పత్తి తేమ శాతంపై వ్యవసాయ అధికారులు రైతులకు విస్తృత అవగాహన కల్పించి అధిక లాభాలు పొందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రోజువారీగా సేకరించిన పత్తికి సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. పత్తి పంటను విక్రయించడానికి వచ్చే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మార్కెట్ యార్డులలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. సమావేశంలో మార్కెటింగ్ ఏడీ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయాధికారి అంజిప్రసాద్, మార్కెటింగ్ కార్యదర్శులు అజాంఅలీ, దుండా నాయక్, పుడ్యా నాయక్, గంగన్న, చంద్రశేఖర్ నాయక్, వెంకటేశ్వర్లు, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వే ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి

నిర్మల్ చైన్‌గేట్, నవంబర్ 11: ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కులగణన సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం రాత్రి జిల్లాలో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే తీరుపై ప్రత్యేకాధికారులు, ఎంపీడీవోలు, సూపర్‌వైజర్లతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇండ్ల జాబితా ప్రక్రియ పూర్తయినందున కుటుంబ సభ్యుల సర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని ఆదేశించారు. సమావేశంలో సీపీవో జీవరత్నం, నిర్మల్, భైంసా ఆర్డీవోలు రత్నకళ్యాణి, కోమల్‌రెడ్డి, జడ్పీ సీఈవో గోవింద్,, డీఆర్డీవో విజయలక్ష్మి, మండల ప్రత్యేకాధికారులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

పెద్దపులి సంచారంపై అవగాహన

సారంగాపూర్, నవంబర్ 11: మండలంలోని గోపాల్‌పేట్, సోనాపూర్‌తండాల్లో సోమవారం పెద్దపులి సంచారంపై ప్రజలకు అటవీ శాఖ అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫారెస్టు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ నజీర్‌ఖాన్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఆదివారం రాత్రి మహబూబ్ ఘాట్‌లో పెద్దపులి సంచారం చేసిందని, చుట్టూ పక్కల గిరిజన ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అడవి దగ్గర ఉన్న చేనులలో పశువులను ఉంచరాదన్నారు. అలాగే చేనులలో విద్యుత్ తీగలు అమర్చవద్దని, పెద్దపులికి ఎలాంటి హానికరం చేయవద్దన్నారు. పెద్దపులి కనిపిస్తే ఫారెస్టు అధికారులకు సమాచారం అందించాలన్నారు. ప్రస్తుతం పెద్దపులి మామాడ రేంజ్ పరిధిలో ఉన్నటువంటి బూరుగుపల్లి, మొండిగుట్ట గ్రామాలకు సరిహద్దు అటవీ ప్రాంతంలో ఉందన్నారు. పులి 12 వరకు దాని యొక్క మూమెంట్ ట్రాక్ ఉందన్నారు. ప్రస్తుతం తాండ్ర(జీ) రేంజ్ పరిధిలోకి వచ్చే అవకాశం ఉందన్నారు. లేదంటే నేషనల్ హైవే ఎక్కకుండా స్టేట్‌గా వెళ్లితే నేరడిగొండ రేంజ్‌లో ఆరెపల్లి, వాంకిడి గ్రామాలకు ప్రవేశించడానికి అవకాశం ఉందన్నారు. ఒకవేళ నేషనల్ హైవే ఎన్‌హెచ్ 44బైపాస్ ఎక్కితే రాసిమెట్ల, గాయద్‌పల్లి మీదుగా మామడ, దిమ్మదుర్తి, ఖానాపూర్ డివిజన్‌లో ప్రవేశించి కవ్వాల్ అభయారణ్యంలో ప్రవేశించడానికి చాన్సెస్ ఉన్నాయన్నారు. ప్రస్తుతం పెద్దపులి మూడింటికి బార్డర్‌లో ఉందన్నారు. ఇక్కడ డీఆర్‌వో రవీందర్, ఎఫ్ఎస్‌వో అలేఖ్య, ఎఫ్‌బీవోలు స్రవంతి, సాయిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సోనాపూర్‌తండాలో అవగాహన కల్పిస్తున్న అటవీ శాఖ అధికారులు

విద్యార్థిని అభ్యాస సామర్థ్యాలను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్

ఆశ్రమ పాఠశాల తనిఖీ

ఎదులాపురం, నవంబర్ 11 : ఆదిలాబాద్ రూరల్ మండలంలోని వాన్‌వాట్ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను కలెక్టర్ రాజర్షి షా సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూం, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిం చి, విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో సంభాషిస్తూ బాగా చదువు కోవాలని, అన్ని సబ్జెక్టుల్లో మంచి మార్కు లు తెచ్చుకోవాలని అన్నారు. కలెక్టర్ వెంట రూరల్ మండలం ప్రత్యేక అధికారి, డీఐసీ జీఎం పద్మభూషన్‌రాజ్, ప్రధానోపాధ్యా యులు సీవీ రావు పాల్గొన్నారు.

అధిక సాంద్రత పద్ధతి పత్తి సాగు పరిశీలన

ఎదులాపురం, నవంబర్ 11 : కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నాగ్‌పూర్ కేంద్ర పత్తి పరిశోధన సంస్థ సహకారంతో నిర్వహించబడుతున్న అధిక సాంద్రత పద్ధతి పత్తి సాగు పంటను పరిశీలించారు. సోమవారం తలమడుగు మండలంలోని సాయిలింగి గ్రామంలో రైతు అశోక్ చేనును కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ వై ప్రవీణ్‌కుమార్ పరిశీలించారు. మధ్యస్థ భూములలో సాధారణ ఖర్చుతో ఒక ఎకరంలో మొక్కల సంఖ్య పెంచుకొని అధిక దిగుబడి సాధిచవచ్చన్నారు. గులాబీ రంగు పురుగు ఉధృతిని తగ్గించి, పంటమార్పిడి చేయవచ్చన్నారు. వారి వెంట కేవీకే శాస్త్ర వేత్తలు డాక్టర్ రాజశేఖర్, వైపీలు దిలీప్, మల్లేశ్, రైతులు ఉన్నారు.

రూ.25 వేలు కాజేసిన కేటుగాళ్లు

ఎదులాపురం, నవంబర్ 11: ఏటీఎంలో మినీ స్టేట్‌మెంట్ కోసం వచ్చిన వ్యక్తికి మాయమాటలు చెప్పి రూ.25 కాజేసిన ఘటన ఆదిలాబాద్‌లో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.. మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని దస్నాపూర్ జాతీయ రహదారి పక్కన గల యూనియన్ బ్యాంక్ ఏటీఎంలో పట్టణంలోని దస్నాపూర్ కాలనీకి చెందిన దుర్గం పోసులు (విశ్రాంత ఉద్యోగి) సోమవారం మధ్యాహ్నం 3.30 గంటలకు తన ఏటీఎంతో మినీ స్టేట్‌మెంట్ కోసం యూనియన్ బ్యాంక్ ఏటీఎంలోకి వెళ్లాడు. మినీ స్టేట్‌మెంట్ తీసుకొని తిరిగి బయటకు వెళ్లాడు. వెళ్లిన కొన్ని సెకన్లకే మరో వ్యక్తి ఏటీఎంలోనికి వెళ్లి మళ్లీ బయటకు వచ్చి సార్.. ఏటీఎం మిషన్ బ్లాక్ అయిందని ఒకసారి మీరు వచ్చి మీ ఏటీఎం కార్డు పెట్టాలని చెప్పాడు. దీంతో బాధితుడు తిరిగి వచ్చి ఏటీఎంలో కార్డు పెట్టి పాస్‌వర్డ్ టైప్ చేశాడు. గమనిస్తున్న మరో వ్యక్తి వచ్చి అతని వద్ద ఉన్న పని చేయని అదే బ్యాంకు ఏటీఎం కార్డును బాధితుడికి మాట్లాడించిన మొదటి వ్యక్తికి అందించాడు. గమనించిన బాధితుడు గుర్తు తెలియని వ్యక్తులు ఇచ్చిన ఏటీఎం కార్డును తీసుకొని వెళ్లిపోయాడు. నాలుగు గంటల సమయంలో రూ.10 వేలు, రూ.5 వేలు, రూ.10 వేలు విత్ డ్రా అయినట్లు తన సెల్‌ఫోన్ మెసేజ్ వచ్చింది. గమనించిన బాధితుడు ఒక్కసారిగా అయోమయానికి గురయ్యాడు. వెంటనే సమీప బ్యాంకు వెళ్లి తన ఏటీఎం కార్డు చూడగా మోసపోయినట్లు తెలుసుకున్నాడు. బాధితుడు మావల పోలీస్ స్టేషన్‌కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ స్టేషన్ (మావల) ఇన్‌చార్జి ఎస్ఐ ముజాహిద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం అగంతకులు వయసు ఒకరిది 35, మరొకరిది 38 మధ్య వయసు ఉంటుందన్నారు. జరిగిన సంఘటన విషయంలో బ్యాంక్ ఏటీఎంలో రికార్డు అయిన సీసీ ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేపడుతున్నామన్నారు.

యువతలో చైతన్యం తీసుకురావాలి

తాంసి, నవంబర్ 11: సాంకేతిక పరిజ్ఞానంతో నేరాల నియంత్రణకు జిల్లా పోలీస్ అధికారులు కృషి చేసి, యువతలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించి చైతన్యం తీసుకురావాలని ఆదిలాబాద్ ఎస్పీ గౌష్ ఆలం అన్నారు. సోమవారం వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ తాంసి పోలీస్ స్టేషన్‌ను పరిశీలించారు. ముందుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ సిబ్బందితో కలిసి మొక్కను నాటారు. అనంతరం రిసెప్షన్, లాకప్, రికార్డులు భద్రపరిచే గది, సాక్షదారాలను భద్రపరిచే గది, సిబ్బంది వేచి ఉండే ప్రదేశం, పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించారు. ఈ ఏడాది స్టేషన్‌లో నమోదైన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు యువతకు సైబర్ నేరగాళ్లపై ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన పద్ధతులపై చైతన్యం తీసుకురావాలని సూచించారు. ఆయన వెంట డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, రూరల్ సీఐ ఫణిదర్, ఎస్ఐ బీ శివరాం నాయక్, స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ గౌష్ ఆలం

జాన్సన్ నాయక్‌కు ఆహ్వాన పత్రం అందజేస్తున్న కమిటీ సభ్యులు

వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ వార్షికోత్సవానికి ఆహ్వానం

ఖానాపూర్, నవంబర్ 11: ఖానాపూర్ శివారులోని కుమ్రంభీం చౌరస్తాలో ఉన్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో నేటి నుంచి రెండు రోజుల పాటు జరుగనున్న మూడో వార్షికోత్సవానికి రావాలని బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్‌ను క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆలయ కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఇక్కడ ఖానాపూర్ మండల విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు ఉన్నారు.

ఎలాంటి తప్పిదాలు లేకుండా సర్వే నిర్వహించాలి

తలమడుగు, నవంబర్ 11: సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను ఎలాంటి తప్పిదాలు లేకుండా నిర్వహించాలని తహసీల్దార్ రాజ మోహన్ కోరారు. మండలంలో ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న సమగ్ర సర్వేను ఆయన పరిశీలించారు. ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న సర్వే పనులను ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంపీవో సుధీర్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ ప్రభాకర్, ఐకేపీ ఏపీఎం చంద్రశేఖర్, సూపర్‌వైజర్ దిలీప్ రెడ్డి పరిశీలించారు.

గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి

ఉట్నూర్, నవంబర్ 6: గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఉట్నూర్ ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తా అన్నారు. సోమవారం ఉట్నూర్‌లోని పీవో క్యాంప్ కార్యాలయంలో గిరిజన దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజనుల అర్జీలు పరిశీలించారు. వారితో మాట్లాడుతూ సమస్యలను తెలుసుకున్నారు. ఈ దర్బార్‌లో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

దాబా హోటల్స్ యజమానులతో సమావేశం

ఇంద్రవెల్లి, నవంబర్ 11: ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్‌లో మండలంలోని దాబా హోటల్స్, టిఫిన్ సెంటర్స్, టీ హోటల్స్ యజమానులతో సీఐ మొగిలి, ఎస్ఐ సునీల్ సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హోటల్స్‌లలో నాణ్యమైన భోజనాన్ని అందించాలని, హోటల్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిషేధించిన వస్తువులను వాడకూడన్నారు. కల్తీ వస్తువులతో పాటు నాణ్యత లోపించిన సరుకులు వినియోగిస్తే నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభివృద్ధికే కులగణన

ఉట్నూర్ రూరల్, నవంబర్ 11: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన అన్ని వర్గాలకు లబ్ధి చేకూరడానికేనని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే సొంత గ్రామం కల్లూర్‌గూడలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని వివరాలను అధికారులకు వివరించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

విదర్భలో విజేతదే మహా పీఠం

- ఇక్కడ 62 అసెంబ్లీ నియోజకవర్గాలు
- ఈ ప్రాంతంలో పట్టు సాధిస్తే అధికారం పక్కా
- ప్రత్యేక దృష్టి సారించిన రెండు కూటములు

ముంబై, నవంబర్ 11(నమస్తే తెలంగాణ): మహారాష్ట్ర ఎన్నికలు సమీపిస్తున్న వేళ రెండు కూటములు విదర్భ ప్రాంతంపై ప్రత్యేకంగా దృష్టి సారించాయి. 62 నియోజకవర్గాలు ఉన్న విదర్భలో పాగా వేస్తే అధికారానికి దగ్గరైనట్టే అని కూటములు లెక్కలు వేసుకుంటున్నాయి. ఇక్కడి ప్రజలను ఆకర్షించి మెజార్టీ సీట్లు తమ ఖాతాలో వేసుకోవాలని తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఇప్పటికే రెండు కూటముల నుంచి అగ్రనేతలు విదర్భ మొత్తాన్ని చుడుతూ ప్రచారం చేస్తున్నారు. ఎక్కువగా పత్తి పండించే రైతులు ఉన్న ఈ ప్రాంతంలో రైతులు ఎటువైపు నిలుస్తారనేది గెలుపోటములను నిర్ణయించనుంది.

రెండు కూటములకూ కీలకం

విదర్భలోని మొత్తం 62 స్థానాల్లో బీజేపీ, కాంగ్రెస్ 36 స్థానాల్లో ప్రత్యక్షంగా తలపడుతున్నాయి. 11 జిల్లాలు కలిగిన విదర్భ ప్రాంతం 1990ల వరకు కాంగ్రెస్‌కు కంచుకోట. మూడు దశాబ్దాలుగా ఇక్కడ బీజేపీ – శివసేన కూటమి పట్టు పెంచుకుంది. 2014లో ఇక్కడ బీజేపీ ఒంటరిగా పోటీ చేసి 44 స్థానాలను గెలుచుకుంది. 2019లో 29 స్థానాలకు పడిపోయింది. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం మహా వికాస్ అఘాడీ(ఎంవీఏ) ఇక్కడ మంచి ఫలితాలను సాధించింది. విదర్భలోని 10 లోక్‌సభ స్థానాల్లో ఏడు స్థానాలను కైవసం చేసుకుంది. దీంతో అసెంబ్లీ ఎన్నికల్లో విదర్భలో పాగా వేసేందుకు ఎంవీఏ ప్రయత్నిస్తున్నది. ఆరెస్సెస్ కేంద్ర కార్యాలయం విదర్భలోనే నెలకొని ఉండటం, రాష్ట్ర బీజేపీకి జోడుగుర్రాల్లాంటి దేవేంద్ర ఫడ్నవీస్, చంద్రశేఖర్ బవాంకులే ఈ ప్రాంతానికి చెందిన వారే కావడంతో బీజేపీ ఈసారి విదర్భ ప్రాంతాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నది.

మేఘాల్లోనూ మైక్రోప్లాస్టిక్

- పర్యావరణాన్ని ప్రభావితం చేస్తుండొచ్చు
- శాస్త్రవేత్తల ఆందోళన

న్యూఢిల్లీ: భూమిని మొత్తం ఆక్రమించేసిన మైక్రోప్లాస్టిక్స్ మేఘాల్లోకీ చేరాయని, ఇవి పర్యావరణాన్ని సైతం ప్రభావితం చేస్తుండొచ్చని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు సంబంధించి అమెరికాలోని పెన్సిల్వేనియా స్టేట్ యూనివర్సిటీకి చెందిన శాస్త్రవేత్తలు చేసిన ఓ అధ్యయనంలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆకాశంలో మైక్రోప్లాస్టిక్‌లు మంచు కేంద్రక రేణువులుగా పని చేసి అసహజంగా మేఘాల ఏర్పాటుకు కారణమవుతున్నాయని శాస్త్రవేత్తలు గుర్తించారు. సాధారణంగా మేఘాలు ఏర్పడే పరిస్థితులు లేకపోయినా మైక్రోప్లాస్టిక్‌లు మేఘాలు ఏర్పడేలా చేస్తాయని పేర్కొన్నారు. ఈ విషయాన్ని నిర్ధారించడం కోసం పరిశోధకులు నాలుగు రకాల మైక్రోప్లాస్టిక్‌లను ప్రయోగశాలలో పరీక్షించారు. ఇందుకోసం నీటి బిందువులను చల్లబరిచి మంచుగా మార్చారు. మైక్రోప్లాస్టిక్ లేని నీటి బిందువులు మైనస్ 38 డిగ్రీల సెల్సియస్ వద్ద గడ్డ కట్టగా, 50 శాతం మైక్రో ప్లాస్టిక్‌లతో కలుషితమైన నీటి బిందువులు మైనస్ 22 డిగ్రీల సెల్సియస్ వద్దనే గడ్డ కడుతున్నట్టు తెలుసుకున్నారు. కాబట్టి మైక్రో ప్లాస్టిక్‌లు మేఘాల నిర్మాణాన్ని ప్రభావితం చేస్తున్నాయని అర్థమవుతున్నదని శాస్త్రవేత్త ప్రొఫెసర్ ఫ్రీడ్‌మన్ తెలిపారు.

ఇజ్రాయెల్‌పై హెజ్బొల్లా రాకెట్ల వర్షం

90కి పైగా క్షిపణుల ప్రయోగం • పలువురికి గాయాలు • ధ్వంసమైన వాహనాలు

బీరుట్, నవంబర్ 11: ఇజ్రాయెల్–హెజ్బొల్లా మధ్య పోరు మరింత తీవ్రరూపం దాల్చింది. లెబనాన్‌లోని హెజ్బొల్లా గ్రూప్ సోమవారం ఇజ్రాయెల్‌పై వరుస రాకెట్ దాడులతో విరుచుకుపడింది. ఇజ్రాయెల్ నగరం 'హైఫా' లక్ష్యంగా 90కిపైగా క్షిపణులను ప్రయోగించింది. ఈ దాడుల్లో హైఫాలో పలు భవనాలు దెబ్బతిన్నాయని, పలువురు గాయపడ్డారని, వాహనాలు ధ్వంసమయ్యాయని మీడియా కథనాలు పేర్కొన్నాయి. హెజ్బొల్లా ప్రయోగించిన పలు మిస్సైల్స్‌ను ఇజ్రాయెల్ రక్షణ వ్యవస్థ 'ఐరన్ డోమ్' అడ్డుకున్నప్పటికీ, మరికొన్ని హైఫాలో పలు జనావాస ప్రాంతాల్ని తాకాయని తెలిసింది. ఒక చిన్నారి సహా నలుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారని ప్రాథమిక సమాచారం. హెజ్బొల్లా రాకెట్ దాడుల్ని ఇజ్రాయెల్ భద్రతా బలగాలు (ఐడీఎఫ్) ధ్రువీకరించాయి. హైఫా పట్టణం శివారు ప్రాంతాల్ని మిస్సైల్స్ తాకాయని ఐడీఎఫ్ పేర్కొన్నది.

హెజ్బొల్లా రాకెట్ దాడులతో ఇజ్రాయెల్‌లోని హైఫాలో దహనమవుతున్న కార్లు

శ్మశానం కింద హెజ్బొల్లా సొరంగం!

హెజ్బొల్లా సభ్యులు ఉపయోగించే సొరంగాలను ధ్వంసం చేసినట్టు ఇజ్రాయెల్ సైన్యం(ఐడీఎఫ్) ఆదివారం తెలిపింది. వీటిలో ఒకటి శ్మశానం కింద ఉందని ఆరోపించింది. కిలోమీటర్ పొడవున ఉండే ఈ సొరంగాలను గుర్తించామని ఎక్స్‌లో ఒక వీడియోను పోస్ట్ చేసింది. ఈ సొరంగాల్లో కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్స్, నిద్రించే గదులు, ఆయుధగారాలు ఉన్నట్టు ఐడీఎఫ్ వెల్లడించింది. ఓ సొరంగంలో డజన్ల కొద్దీ ఆయుధాలు, ఇతర సైనిక సామగ్రి ఉన్న వీడియోను ఎక్స్‌లో పోస్ట్ చేసింది. 'ఉగ్రవాదుల అండర్ గ్రౌండ్ సొరంగాలను మా దళాలు ధ్వంసం చేశాయి. అందులో వ్యూహాత్మకంగా శ్మశానం కింద కూడా ఒకటి ఉంది. హెజ్బొల్లా మనుషులు చనిపోయినా, బతికున్నా వారికి విలువ ఇవ్వదు' అని ఐడీఎఫ్ విమర్శించింది.

ఇరాన్ రసాయన ఆయుధాల అభివృద్ధి!

ఇజ్రాయెల్ సైనికులు, పౌరులపై ప్రయోగించేందుకు ఇరాన్ రసాయన ఆయుధాల్ని సిద్ధం చేసిందన్న వార్తలు వెలువడ్డాయి. ఔషధ తయారీలో రసాయన ఏజెంట్స్‌గా వాడే సింథటిక్ ఓపియాయిడ్లు, ఫెంటానేల్.. వంటి వాటితో ఇరాన్ రసాయన ఆయుధాల్ని అభివృద్ధి చేసిందని అమెరికా రక్షణ రంగ నిపుణుడు మాథ్యూ లెవిట్ వెల్లడించారు. శక్తివంతమైన రసాయన ఏజెంట్స్‌తో గ్రనెడ్లు, బాంబులను ఇరాన్ తయారుచేసిందని, వీటి ప్రభావానికి లోనైతే.. బాధితుల నాడీ వ్యవస్థ కొన్ని క్షణాల్లో దెబ్బతింటుందని తెలిపారు. ఇజ్రాయెల్ సైన్యం, పౌరులు లక్ష్యంగా ఈ రసాయన ఆయుధాల్ని ప్రయోగించేందుకు ఇరాన్ తయారు చేసిందని చెప్పారు. దీనిపై ఆయన రాసిన ఆర్టికల్ చర్చనీయాంశమైంది. ఇరాన్ రసాయన ఆయుధాల తయారీని తక్కువ అంచనా వేయడానికి వీల్లేదని హెచ్చరించారు. రసాయన ఆయుధాల నుంచి వెలువడే పొగను ఒకసారి పీల్చిగానే, బాధితులు వెంటనే స్పృహ కోల్పోతారని, ఇజ్రాయెల్ సైనికులు, పౌరులను బందీలుగా చేసుకోవడానికి ఇరాన్ వాడొచ్చునని చెప్పారు.

భగత్‌సింగ్ ఓ ఉగ్రవాది: పాక్

లాహోర్: బ్రిటిష్ వలస పాలకులపై వీరోచితంగా పోరాడి, ప్రాణ త్యాగం చేసిన భగత్ సింగ్ పట్ల పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రభుత్వం దురహంకారంతో వ్యవహరించింది. ఆయనను గౌరవించేందుకు తిరస్కరించింది. షడ్మన్ చౌక్‌కు భగత్ సింగ్ పేరు పెట్టడాన్ని, ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకించింది. భగత్ సింగ్‌ను ఉగ్రవాదిగా పేర్కొనడంపై ఆమ్ ఆద్మీ పార్టీ ఘాటుగా స్పందించింది. దీనిపై పాకిస్థాన్‌ను వివరణ కోరాలని భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. బీజేపీ స్పందిస్తూ, పాకిస్థాన్ ఉగ్రవాదులకు ఆశ్రయమిస్తున్న విషయం అందరికీ తెలుసునని పేర్కొంది. భగత్ సింగ్‌ను అపఖ్యాతిపాలు చేయడం కోసం పాకిస్థాన్ నయవంచనకు పాల్పడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేసింది.



BLOCKBUSTER నేడే చూడండి
అప్పుడో ఇప్పుడో ఎప్పుడో
BVSN PRASAD SUDHEER VARMA
సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్
11.00,2.00,6.00,9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.15,2.30,9.45
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.45
తాక్కూరి - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15
AMB ఎఎంబి - గచ్చిబౌలి 1.40,4.30,7.40,10.20
ఎఎఎ - అమీర్‌పేట్ 7.40,10.35PM
PRASAD ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 10.45PM
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 11.30,8.15PM
PVR పిఎల్‌జీమాల్ - పంజాగుట్ట 1.20,4.25,7.15PM
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 11.00,2.00,7.55PM
PVR నెక్టస్ మాల్ - కూకట్‌పల్లి 11.00,1.45,7.55,10.50
PVR సరిలేయా - పంజాగుట్ట 5.25PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 2.30,5.15,10.40PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 11.00,8.25,11.00PM
PVR ప్రిస్టన్ ప్లేమ్ - గచ్చిబౌలి 11.10,8.05PM
PVR బకాన్ - హైటెక్ సిటీ 1.45,4.50PM
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి 10.50,2.35,7.55PM
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 11.15,5.15PM
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి 10.20AM
Cinepolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 4.45,8.15PM
Cinepolis మంత్రామాల్ - ఇబ్రాహీంపట్నం 5.10PM
INOX బకాన్ క్ - బంజారాహిల్స్ 11.15,7.40PM
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 1.40PM
INOX ఎం.ఎ.మాల్ - కాచిగూడ 11.15,7.50PM
INOX సత్యనెక్లెస్ మాల్ - కూకట్‌పల్లి 2.10PM
INOX అశోక్ ఎ/సి - మైలార్‌దేవ్‌పల్లి 10.40,4.00PM
AMB ఎఎంఆర్ - హయత్‌నగర్ 10.30,3.45PM
MOVIETIME ఫ్లాటినమ్ - అమీర్‌పేట్ 11.00,4.30,10.00PM
MOVIETIME